



శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

మనస్సతకము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

మనశ్శతకము

★

రచయిత:

ఎస్. రామాచార్యు,

ఉపాధ్యాయుడు, ఉన్నతపాఠశాల

మంత్రిపురము (మంథెన)

1953

శ్రీరస్తు

ఆదివరాహమూర్తి స్తుతి

ఉ॥ ఆదరణీయజానపద ♦ మైనకమాన్పురభాగ్యభూమికం
బాదుగజేసియేకశిల ♦ పైనపవిత్రతరంబులైననీ
పాదసరోరుహప్రచుర ♦ భారము మోపినిజస్వరూపరే
ఖామలతో విరాజిలిన ♦ ఆదివరాహమా! నీకు మ్రొక్కెదన్॥

చ॥ అలరొకనాడు నీవసవి ♦ హారముకై చనుదెంచినట్టినిన్
వలగొని ఈకమాన్పురప ♦ భక్తులపూర్వపురస్కృతిన్నినున్
పిలిచిననిల్చిపోయినను ♦ నీకయి యయ్యది పుణ్యలోకవా
సులుభయభక్తితో నదుకు ♦ జాతుడా! ఆదివరాహనామకా!

చ॥ గుడియును లేదునీకొజత ♦ గోపురమేసియు లేదు! వానలో
దడియుచునుండనీకొకవ్ర ♦ తంబయె నెట్టనియెండలోనిలం
బడీనతపస్సు? ఔనన్నను! ♦ భక్తులకై కడగంట్లనొర్వని
క్రీడవిలసిల్లినావు మమ ♦ కారముచేత వరాహవిగ్రహా!

కులదేవతాస్మరణ

క॥ శ్రీరామనామమహిమా
ధారకమున గండశిలల పంక్తులు మున్నా
వారిధిఁబడి మునుఁగని యవ
తారకథలు సర్వదైవతత్త్వంబగుటన్

క॥ మునివందిత రఘుపతిరా
మునకే యావత్తుధార బోసికొనిన నీ
కనుమానము భవసాగర
మున నీకొక లెక్కలోనిదా ఓమనసా! 1

క॥ వరమొసఁగెడి నీకోరిక
కొరకై వరమొకటినేను గోరెద నాకై
వరమడిగెడి పేరాసను
దరికిన్ రానీయవలదు తగదది నాకున్। 2

క॥ వరమడుగుకొనఁ దగినవా
క్స్వాసి విహీనులకు సేవకునికి విశ్వం
భరనామధేయ! నిన్నా
వరమా యడుగుటయు! లేక పరిహాసకమా! 3

కవివందనము

క॥ బంగారపు కలమున వ్రా
యంగమ ఘటనలను బేర్చునట్టి కళాపా
రంగతులగు కవితావ్యా
సంగులనే మ్రొక్కువాఁడ సాష్టాంగముగన్ 1

క॥ పుక్కిటి పౌరాణికమును
నిక్కపు కథలోయనంగ నిలిపిన కవితా
ఘక్కులకై కవికలమున
మ్రొక్కెదఁ జేమోడ్చి నేను బుట్టిశుభక్తిన్ 2

క॥ ఒక్కకథను జెప్పెదనని
చక్కగ వినుడంచు వేల సంగ్రహ కథలన్
లెక్కించి చెప్పుచుండెడి
ఫక్కిఁగొనిన కవికలంబ వందనమిదిగో! 3

క॥ భవసాగరమున జడమా
నవతరణోపాయమునకు నౌకాసమభా
గవతములఁ బ్రసాదించిన
కవి కలమును మ్రొక్కవలయుఁ గాదే మనసా! 4

క॥ సుందరతర నీతిని నద
దుందుభియై సుమతికొఱకుఁ దోడుపడిన నో
ఛందోబద్ధక్షేత్రపు
కందమ! ననుఁ గూడఁ గొంతఁ గరుణించవలెన్ 5

నయనామృత కలశములు

క॥ లలిత సుహాస్విత కాంతా
తిలకమును స్వీయ మాతృదేశ ధనముగాఁ
గిలకించెనీ నయనయుగళీ
కలశములు సుధా నిధాన కంధులనఁబడున్. 1

క॥ కులదీపక గృహలక్ష్మి
తిలకమును స్వీకీయ గేహ దేవతయని ని
శ్చలతం గను నట్టినయన
కలశములు సుధానిధాన కంధులనఁబడున్. 2

క॥ కలకాలము కష్టార్జిత
ఫలితముగా వట్టిజావపై సంతృప్తిం
గలిగించు కొనిన లోచన
కలశములు సుధానిధాన కంధులనఁబడున్. 3

క॥ జలభ్రమం జనస్వయంకృషి
సలిపిన హాలికుఁడు సంత సంబున నా శా
ఫలమునుఁ గనునేత్రద్వయ
కలశముల సుధాసమృద్ధి గాఁగను 'గానమా'! 4

క॥ పలుబీదల క్షేమమునకు
బలిదానముఁ జేయవలసి వచ్చిన యెడలన్
జలికని మొనగాని నయన
కలశముల సుధాసమృద్ధి గాఁగను 'గానుమా!'

క॥ బలవంతు డగుచుఁ జిన్నలఁ
గలనైనం గీడుఁ జేయఁ గననని జాలిం
బలుకునొ? యనఁ జూచినదృ
క్కలశముల సుధాసమృద్ధి గాఁగను 'గానుమా!' 6

క॥ పాత్రోచిత సారస్వత
గోత్రికులై సేవకై యకుంఠిత కవితా
యాత్రిక కవిచంద్రుని దృక్
పాత్రిలు మధురామృత ప్రవాహము వర్షిణ. 7

క॥ కలియుగమున నైన నుభయ
కులరక్షకులైన లేత కొమరాంధ్రను ని
ష్కలుషాత్మంగనెడి నయన
కలశములు సుధాసమృద్ధి గాఁజనుమనసా. 8

" నీమట్టుకు రాకుండఁ జూడుమా! మానసమా "

క॥ నట్టనడుమ వచ్చినసిరి
కుట్టిపడుచు లేనిపోని యుత్పాతములన్
నిట్టాడిన వారలునీ
మట్టుకు రాకుండఁ జూడుమా! మానసమా! 1

క॥ పట్టపగలు మాలల నిది
ముట్టకుఁ డది ముట్టవలదు పోపొండనుచుం
దిట్టెడి దుర్బుద్ధిని నీ
మట్టుకు రాకుండఁ జూడుమా! మానసమా! 2

క॥ చుట్టాలయి యొకరి కొకరి
జుట్టున్ ముడిఁబెట్టు సభ్య చోరులునిన్నున్
బట్ట తలం జేయన్నీ
మట్టుకు రాకుండఁ జూడుమా! మానసమా! 3

క॥ చట్టమ్ముల నొక్కొక్కటి
బుట్టం బడవేసి యుదర పోషణకై రాఁ
బట్టిన సిరిసంపద మన
మట్టుకు రాకున్న బ్రతుకమా! మానసమా! 4

దే॥ గట్టిగనేదే నొకతెగ
బొట్టులనెక్కించి వాని మూలమ్మున రాఁ
బట్టినధనధాన్యము మన
మట్టుకు రాకున్న బ్రతుకమా! మానసమా! 5

క॥ వట్టి యమాయికపు జనులఁ
బిట్టల నుఱఁ బోసినట్లు బీడించుచు రాఁ
బట్టిన పది డబ్బులు మన
మట్టుకు రాకున్న బ్రతుకమా! మానసమా! 6

క॥ కొట్టాలను గడుదూరముఁ
గట్టెడు చందాన దుష్టకార్యములను రాఁ
బట్టిన దుర్బుద్ధిని నీ
మట్టుకు రాకుండఁ జూడుమా! మానసమా! 7

క॥ పుట్టెడు కోపానఁ గవులఁ
దిట్టకు బహుంభావకోటిఁ దెలియక పేర్మిం
బెట్టకుమా! యిదియున్నీ
మట్టుకుఁ జెప్పితిని వినుమ మమమానసమా! 8

క॥ ఒట్టుసుమీ నీతోడని
పట్టపగలబద్ధమాడి పాపముఁగూడం
బెట్టకుమా యిదియున్నీ
మట్టుకుఁ జెప్పితిని వినుమ! మమమానసమా! 9

క॥ చుట్టాలను పక్కాలను
నట్టేటం బుట్టిముంచునట్టి తెలివి రాఁ
బట్టకుమా యిదియున్నీ
మట్టుకుఁ జెప్పితిని వినుమ మమమానసమా! 10

క॥ పట్టుదలం గొట్టువడని
దిట్టల హృద్భావనానిధిన్ లోతుంజూ
పెట్టఁగలవ గానకవుల
మట్టుకు నిదమిత్థమనకుమా! మానసమా! 11

పొరఁబడకు

క॥ జనులందఱు నిన్నే సొ
గ్సుగాడని వారు గాంచి నీపతె నాలో
ఘనుఁ జేసిరి వలెనని
యనుకొని పొరఁబడెదవా! యహంభావమునన్. 1

క॥ మనవారని సంభావిత
జనులని ప్రేమించుచున్న సందర్భములో
ఘనుఁగొలువ వారుగారని
యనుకొని పొరఁబడిన యెడల నజ్ఞానమగున్. 2

క॥ జననాథాదిక విద్యా
ఘనికుఁడవని "బిరుదు" కొనిన డంభముతో మా
తినిఁ గొంత బిగించిన నీ
వనుకొనినది నీకుఁ జెంద దయ్యెను! మనసా! 3

క॥ నిను మించిన వారున్నం
మనకైనను నిన్నుఁ జూచి దొరకనికుంగే
యన దృఢమాన పురస్సర
వినయము నీకేక సేవ విధియగు మనసా! 4

క॥ "ననుమించిన వాఁడేలేఁ
డని" యనుకొని పొంగి పోకుమా! సరినీవా
క్కని మించిన నో నీవా
క్కని చేతన్ మించఁబడవె! కరిమకరి వలెన్. 5

కాలుజారెనని బొంకకుమా!

క॥ మిడిమేలపు వారాంగన
పొడకుం బొరపాటుకేని బోవలవనిసం
బెడచెవినఁ బెట్టి యంకుకు
నడుగిడుచుం గాలు జారెనని బొంకకుమా! 1

క॥ పాడవయిన జడలుఁ గలిగిన
పడుచుల వలలోని జారపక్షియనఁ జెరం
బడిమిడుకుటకో మనసా!
నడుగిడుచుం గాలుఁ జారెనని బొంకకుమా! 2

క॥ కడపన్ శిల్పించిన నిల-
బడిన పడుచుదానిచేతి పక్షియన నురిం
బడి పిదపఁ గొట్టుకొనుటకు
నడుగిడుచుం జాడఁ బోతినని బొంకకుమా! 3

క॥ జడమతి వనభోగినిచే
ముడిఁ గొనఁబడి కొలఁది కాలమునకుఁ గ్రమముగా
బాధబాధలుఁ జేయఁబడుటకు
నడుగిడుచున్ భ్రమసిపోతినని బొంకకుమా! 4

క॥ తడఁబడని ధనికులనుఁ జే-
పడిరని నటనాతిరేక వాక్చతురతచేఁ
బొడిఁ గొట్టెడి వేశ్యకడకు
నడుగిడుచున్ మోసపోతినని బొంకకుమా! 5

క॥ నుడికారపు సొగసున దో
షిడి సలుపంగాగిన శివశ నైశ్వ్యాంగనచే
కొడఁదొట్టి నట్టఁ [illegible]
బడుగుఁగుమంచుఁ ప్రమాద పడితివని బొంకకుమా! 30

క॥ పడగ త్తి చూచెనోయన
మొదలనుఁ జూపఁగ దోసిలి త్తముఁగఁ గరం
[illegible] జేయుచుఁగాని [illegible]
[illegible] మొలక [illegible] [illegible]హాసమా! 31

క॥ చెడిపెలకు శోకతోఁగనఁ
[illegible]డనతెనని కోరికన్ దివారాత్రములన్
నడిచుట్టుఁ విసుగు చందము
నడుగిడుచుం లాగఁబడితివని బొంకకుమా! 32

ఆదర్శ సేవ

క॥ ఘన దాన వ్రతమున శ్రీ
ఘనలక్షణ సస్యరాజ్య వైభవమగుచుం
దనువెల్ల ధారఁబోసెన్
ఘనత మహాత్ములకునైన గలదే! మనసా! 1

క॥ వనమై జీవులకున్ జీ
వనమై యెటుఁ జూచినం బ్రవాహంబై పా
రిన యట్టి నదీనదములఁ
గనుమా! ఆదర్శ సేవకై మానసమా! 2

క॥ ఇనుఁడై సాక్షాన్నారా
యణుఁడై గోళముల కెల్లనాకర్షకుఁడై
చనునట్టి నిలువు కొలువునుఁ
గనుమా ఆదర్శసేవకై మానసమా! 3

క॥ జననీసమ నవభారత
జనపద సీమాప్రదేశ సంరక్షణకై
తనువొడ్డిచను మహాత్ములఁ
గనుమా! ఆదర్శసేవకై మానసమా! 4

క॥ ఘనమనఁబడుచున్ దివ్యాం
గణమందు విహారియైన కాలమున ఘనా
ఘనమైన రహస్యంబునుఁ
గనుమా! ఆదర్శసేవకై మానసమా! 5

క॥ వనవాస దీక్షనుండియు
జనరోగ నివారణార్థ సామర్థ్యమునం
దనువెల్ల ధారబోసిన
ఘనత వనస్పతికిఁ దప్పగలదే! మనసా! 6

క॥ మునివై వ్యాసుండై తా
ననుపమయోగీంద్రుఁడై యనంతకథాసే
చనమునుఁ జేసిన కొలువును
గనుమా! ఆదర్శసేవకై మానసమా! 7

క॥ ఘనుఁడై శ్రీమన్నారా
యణుఁడై లోకాభిరాముఁడై యవతారం
బనివచ్చిన కారణమునుఁ
గనుమా! ఆదర్శసేవకై మానసమా! 8

క॥ తెనుఁగున హాలికుఁడగు పో
తన శక్తి కొలంది తెలుఁగు తల్లిని సంభా
వనఁ జేసిన యింగితమును
గనుమా! నిస్స్వార్థ సేవకై మానసమా! 9

తేటమాట

క॥ పాటముల కొలఁది పిశాచో
చ్చాటనమునకున్ సద్దైవ సముపాయములం
బాటించి తెలిపె తేటల
మాటల కలవడుదువా! సమంజస బుద్ధిన్. 1

క॥ చాటునకు నొక తెఱంగున
నేటునకు మఱొక్క తీరు నగ్గించెడి మో
మోటమికై పెన్నిధియగు
మాటల కలవడకుమా! సమంజస బుద్ధిన్: 2

క॥ ఆటోపాటో యనఁబ్రాకె
పోటి పరీక్షన్ జయాంకములఁ బొందుటకున్
నూటికి నూరుండెచ్చెడి
మాటల కలవడుదువా! సమంజస బుద్ధిన్. 3

క॥ ఆటవిని సీతకై యొక
గీఁతేర్పడినట్లు నోటికిన్ వాక్ప్రమన్
నీటోయన మిటిమిటాజని
మాటల కలవడుదువా! సమంజస బుద్ధిన్. 4

క॥ తేట తెనుఁగు సింగారపు
మాటల ముడివిప్పి భావపూర్ణాంకమునన్
జాటువులను నెగఁజిమ్మెడి
మాటల కలవడుదువా! సమంజస బుద్ధిన్. 5

క. నోరెత్తి జవాబిచ్చిన
వారికిఁ ద్రైలోక్య భోగభాగ్యం బొదవున్
గోరక యుండెడి మూగను
మోరకు ప్రల్లాలు గూడ మోమటుఁ ద్రిప్పన్. 6

క. సారాంశంబేమన వా
గ్ధోరణి లేకట్టి పెద్ద దొరగారయినన్
నోరాడించక చేసిన
పేరున గ్రొంజెట్టు నిలుచుగదే! మానసమా! 7

క. వెయ్యేల గోచరములగు
దయ్యములును వదలలేని ధనధాన్యములం
దియ్యని మాటలకు గఱగి
నెయ్యాడ నిచ్చుటకునెత్తు రింటి త్రైనన్. 8

బంగారపు నడక

క॥ నడియాడున సైతంబే
పెడబాటునఁ బోక దివ్య విధులలోఁ వాఁ
డడుగిడె నన బలుచక్కని
నడకన్ బ్రతివానికిం గనంబడఁ జనుమా! 1

క॥ ఎడతెగని లాలసలకై
గడియ గడియ కన్నిచోట్లఁ గాటకము గనం
బడుఁగాన తూకమాడిన
నడకన్ బ్రతివానికిం గనంబడఁ జనుమా! 2

క॥ కడగండ్లకు నెదురీదిన
నడలం దడవడక జయ నినాదముతో నీ
వడుగిడుమా! యెటు దొణకని
నడకన్ బ్రతివానికింగనంబడఁ జనుమా! 3

క॥ చెడఁగొట్టఁ బడక నీవుం
జెడఁగొట్టక రాజయుక్తి చేసంతట నీ
వడుగిడుమా! బంగారపు
నడకన నిదియే యనంగనంబడఁ జనుమా! 4

క॥ కడలిం బయనంబుగుతరి
పడవను బ్రతిసారి నే తుఫానునకున్ లోఁ
బడనట్లుఁ జూచుచుండెడి
నడకన్ లౌకికమునం గనంబడఁ జనుమా! ౫

క॥ కుడియెడమ పక్షములుగనఁ
బడినన్ మధ్యస్థమైన భావమున హహా
వృద్ధిఁ జేయక సుస్థిరముగ
నడకన్ బహుయుక్తిచే జనగందగు మనసా! 6

క॥ కుడియెడమలు నెడమచేయునుఁ
గుడికిందోడ్పడిన విధము గుణితముగా నె
క్కుడి వారికిఁ గుడిభుజముగ
నడకం బ్రతి పక్షికిం గనంబడుఁ జనుమా! 7

సేవాఫలితార్థము

క॥ చెలువలకై చింపులపే
గులు వలదని సన్నవన్నె క్రొంగ్రొత్తవికో
కలనందఁ జేయుసేవా
ఫలితార్థముఁ దెలిసికొనెదవా! మన్మనమా! 1

క॥ చలిపులికాలములోఁ గుల
కులఁ గూసెడి బీదవారి కొఱకెండిన పు
డ్కుల నందఁజేయుసేవా
ఫలితార్థముఁ దెలిసికొనెదవా! మానసమా! 2

క॥ జలదములన సురుచిరమగు
ఫలరసమును నడుగలేని పక్షులకై కుం
డలకొలఁది ధారఁబోసిన
ఫలితార్థముఁ దెలిసికొనెదవా! మానసమా! 3

క॥ కలకాలముఁ బలుగుడిసెలు
గలవారల కొఱకుగడ్డిగాదములై బీ
దలయింటి కొప్పులై చను
ఫలితార్థము నీకుఁ దెలియవలదే! మనసా! 4

క॥ పలుచని చెట్లై గుంపుగ
నిలఁబడి మేఘముల నిలిపి నియమమునం గా
ల్వలుబాఱఁ జేయుసేవా
ఫలితార్థము నీకుఁ దెలియవలదే! మనసా! 5

క॥ జలదములను మనకై యా
కలిదప్పియుఁ దీఱనానకట్టగు చుం గా
ల్వాలు బాఱఁజేయుసేవా
ఫలితార్థముఁ దెలిసికొనెదవా! ఓమనసా! 6

కించిదృణముక్తి

క॥ నినుఁగనిన మహాత్మ్మాంశగు
జనకునికై నీవు సత్ప్రసంతాన సమ
ర్పణ మార్గమూలమున నీ
ఋణమునుఁ జెల్లించుకొనెదవే! మానసమా! 1

క॥ పిననాఁడు మాటలనుఁ గనుఁ
గొనఁ జేసిన తెనుఁగు తల్లికొఱకై సేవా
ధనము నొసంగుచు నీవా
ఋణముక్తి విశేష వైఖరిం గనుఁగొనుమా! 2

క॥ నినుఁజూచి వీఁడు మనవాఁ
డని యనుకొని చేరఁదీయునట్టి గురుమహా
జనులంగని చేమోడ్చుచు
ఋణమును జెల్లించుకొనెదవే! మానసమా! 3

క॥ నినుఁగనిన దేవతనుఁగని
వినయముఁ జూపెట్టునట్టి విధికై స్త్రీ జా
తిని గౌరవించి కొద్దిగ
ఋణమును జెల్లించుకొనెదవే! మానసమా! 4

క॥ మన మాతృ దేశ సంర
క్షణకై కీర్తి ప్రతిష్ఠకై యండఁతితో
మునుముందుఁ బోయి జన నీ
ఋణముక్తికి దారిఁదీయవే! మానసమా! 5

"వారికి నీవోలె మనసు వలదే! మనసా!"

క॥ ఆరంభ శూరులై గం
భీరాలాపములఁ బూని పిదపాకమూఁ గా
జారిన మగవారగు దొర
గారికి నీవంటి మనసుగలదే! మనసా! 1

క॥ పౌరుషము లేకచచ్చిన
తీరున బిచ్చమునకంచుఁ దిరిగిన వారిఁ గా
నోరెత్తి కఱవఁబోయిన
వారికి నీవంటి మనసువలదే! మనసా! 2

క॥ పేరూరున నబలాపరి
వారమునకుఁ జెందినట్టి భార్యపయిననే
పౌరుషము వెళ్ళఁగ్రక్కెడి
వారికి నీవంటి మనసు! వలదే! మనసా! 3

క॥ భారత హితకరసువ్రత
పారీణులనైనఁ దుచ్ఛభావనచే ధి
క్కారముగా లెక్కించెడి
వారికి హృదయంబులేని వగపా! మనసా! 4

క॥ గోరంత తప్పునైనను
నోరంతయు నొచ్చునట్టు నుడువుటకుఁగా వే
సారక ప్రతిపాదించిన
వారలకుఁగా శూన్యహృదయ బాధయొ! మనసా! 5

చ॥ నారీకులమునకందిన
వారలకుఁ బురదఁ బూయవలెనని యెంతో
నూరించి బోర్ల వేసిన
వారికి నీవంటి మనసువలదే! మనసా! 6

క॥ నోరెత్తి జవాబిచ్చిన
వారలుగానట్టి బీదవారల నొకపా
లేరోయనఁ దిట్టిన మగ
వారికి మనసేని యుండవచ్చున! మనసా! 7

కావలదే

క॥ గెలిచినచోఁ బెద్దఱికము
గెలువనిచోఁ జిన్నబోయి ఖిన్నుఁడగుట నా
వలెకేశాకేశియుద్ధము
కలుగవలెన? నీకురిక్త గౌరవమునకున్ 1

క॥ కలిమిన్ దేహాశ్రీలను
బలిపించి దరిద్రులైన వారిని, యుక్తిం
దలఁగొఱిగి పంపుటకుఁ గా
వలెనే! స్వార్థ ప్రపంచ వైభవమునకున్, 2

క॥ పలుకుఁ బడిం బాడవగు మా
టలచేఁ గోటలనుగట్టి టక్కరులై బీ
దల నెత్తిఁగొట్టునది గా
వలెనే! భాషా ప్రపంచ వైభవమునకున్. 3

క॥ కులమునఁ బెద్దలమై సం
దులకుం జిన్నలకు వారితోడగుచున్ బీ
దలఁ జేరఁదీయునది గా
వలదే! పరులేలఁ జెప్పవలెనే మనసా! 4

క॥ జలనిధి పరిమితిలో నొక
జలకణ మన నీవనంత సంసారసద
స్యులలో నొకఁడని యనుకొన
వలదే! చెవిపిండి చెప్పవలెనే! మనసా! 5

" మ న సా! "

క॥ ధనికుల దుర్వ_ర్తనమునుఁ
గనవా! లోకమున ధనమె ఘనమా! వేశ్యాం
గనచే నార్జింపఁబడిన
ధనము యదార్థ ప్రకార ధనమా! మనమా! 1

క॥ మనసా! నీవేని మనో
ధనమనఁబడు కారణమున తద్వ ద్దుర్వ
ర్తన మున్న్ని లోనంతటఁ
గనఁబడినన్ సత్యమౌన! కాదా! మనసా! 2

క॥ మనసా! బహు ధన సంపా
దనమే క_ర్తవ్యమా! యదార్థ క్రమ సా
ధనమునఁ జిరకాల యశో
ధనమే కావలసినట్టి ధనమగు కాదా! 3

క॥ మన యిరువురికిం గించి
ద్ధన లోపము చిన్నతనమ? తా_త్త్వీక దృష్టిం
గనలేవా! యీకృతిని
ధనమే యప్రాప్యమైన ధనమా! మనమా! 4

క॥ ముని సంపదయగు కవితా
ధనమునుఁ గైకొనిన మనస! ధనలోపము నీ
కనుకూల శత్రువై నీ
యనవరత కృషిన్ మహా సహాయ నిధియయ్యెన్. 5

క॥ "నను మించిన వాఁడే లే
డని" యనుకొని శృంగభంగమైన పిదప నిం
కను పునరావృత్తికి నో
మనసా! యడుగిడకుమా! యహంకారపు మతిన్. 6

క॥ కనులకు లుబ్ధాగ్రేసర
ధనికుఁడు గనఁబడినయట్లు తద్వతు వీఁడో
శనియని పిలువఁబడుటకుఁ
జనెదవ! శాశ్వతమ! అష్టసంపదలైనన్. 7

క॥ అనుపమ సుందరనైతిక
ధనమును జేకొనిన మనస! దారిద్ర్యభావం
బున జీవకోటి మునుగున?
మనమా! నిర్ధనులమైన మనమా! మనమా! 8

క॥ ధనము మన కతిథియై వ
చ్చినతోడనె చేతులార నెగవేయుచు దు
ర్జనియోగ పఱచు మనసా!
ధనమా! తొంగేనిఁ జూడఁ దలఁచున! మనమా! 9

"మాటలకురిబోసి కొనకుమా! మానసమా!"

క॥ గోటం బోయెకి తప్పనుఁ
దీఁటన్ గొడ్డండ్లచేతఁ దీర్చిన సరణిం
బాటించి తగవులాడిన
మాటల కురిఁబోసి కొనకుమా! మానసమా! 1

క॥ ఆటలనై నను మాటనుఁ
బాటించక తోటియాడు వారలతోఁ బో
రాటమునకు వెనుదీయని
మాటల కురిఁబోసి కొనకుమా! మానసమా! 2

క॥ కూటికి గుడ్డకు నేవో
పోటీలనుఁ దర్విప్వి, లేనిపోని తగవులం
బాటించి గెలచి వచ్చిన
మాటల కురిఁబోసి కొనకుమా! మానసమా! 3

క॥ ఏటేట బూటకపు పెడ
బాటలచే రౌరవాది పాపగతులకున్
సూటిగఁ దోడ్కొని పోఁగల
మాటల కురిఁబోసి కొనకుమా! ఓమనసా! 4

క॥ బూటకముల కన్నింటికిఁ
గూటస్థ ప్రాయమగుచుఁ గోట్లకొలందిన్
నాటకముల నాడించెడి
మాటల కురిఁబోసి కొనకుమా! మానసమా! 5

క॥ నేటునఁ గనఁబడక తెరల
చాటునఁ బడియుండునట్టి సంసారుల మో
మోటమిచే మురిపించెడి
మాటల కురిఁబోసి కొనకుమా! ఓమనసా! 6

క॥ చీటికి మాటికి కఁబద్ధపు
మాటల కలవడుచు నరక మకరాలయ మీ
నోటన్ నిధి జేసికొనిన
మాటల కురిఁబోసి కొనకుమా! మానసమా! 7

క॥ మాటాడ లేకపోయిన
చాటునఁ బశుపక్షులేని సలిపినమాటం
బాటించక పోయిన పార
పాటునఁ జనినట్లుఁ జూతువా! మానసమా! 8

క॥ నోటికిఁ దాళాలొత్తిన
సాటిన్ మానమునఁ బ్రకృతి జాలమ్ము నిరా
ఘాటముగా జన సేవం
బాటించద! యద్దువడెనే? వాగ్లోపమునన్. 9

క॥ అదియిదియని వేసారక
ముదిమినిఁ దప్పిన తెరుంగు మూర్ఖాలా పా
స్పదమునకు రాజువోయన
వదరకుమా! సర్వశుష్క వాదముఖమునన్. 10

వదనామృత కలశము

క॥ నలువైపుల కష్టస్థితి
చెలరేగినఁగాని చింతసేయక యెంతో
కిలకిల నగుహాస్యవదన
కలశములు సుధావిదారకములే! మనసా! 1

క॥ జిలిబిలి పలుకులకిదియే
నిలకడనన్ సర్వమాన్య నీతినిధియనం
బలికిన స్మిత హాస్యవదన
కలశములు సుధావిదారకములో! మనసా! 2

క॥ అలరారునట్టి మాటల
బలిమిం బ్రీతిపక్షినైన భళిరెభళియనం
దలలూపఁ జేయువాఙ్ముఖ
కలశములు సుధావిదారకములో! మనసా! 3

క॥ సలిల సమానార్ధక ని
ర్మల హృదయాళుండు మానమర్యాదలతోఁ
బలికిన మృదుతర వాఙ్ముఖ
కలశములు సుధావిదారకములో! మనసా! 4

క॥ పలుకుటకును నేదోయొక
కొలతం దూకమున స్పష్టగోష్ఠికిఁ జెలమన్
జలయున మాటాడిన ముఖ
కలశములు సుధావిదారకములో! మనసా! 5

క॥ లలితకళలఁ దేఁ గలిగిన
కలమునుఁ జేకొనుచు దివ్యకవితా సృష్టిన్
నిలిపిన కవిరాజుల ముఖ
కలశములు సుధాసమృద్ధిగాఁ గనుగొనుమా! 6

చాలు

క॥ వీలున్న యెడల నందఱి
మేలుకొఱకుఁ జెమట వడుపు మిత్రుఁడవని నీ
శీలముఁ గొనియాడఁ బడిన
జాలద! చిరకాలకీర్తి చాలద! మనసా! 1

క॥ కాల క్రమమునకుం బ్రతి
కూలముగా నడుతువేల! కొందఱిచేనో
వ్రేలెత్తి జూపఁబడెదవ?
చాలద! యపకీర్తి నీకుఁ జాలద! మనసా! 2

క॥ కాల పరంపరలకునను
కూలముగా నడుచునట్టి గుణములకై స
చ్ఛీలుడఁవని పొగడఁ బడినఁ
జాలద! బహుమానధనము చాలద! మనసా! 3

క॥ మాలో మాకే యెయ్యది
చీలిక లేకుండఁ జేయఁ జేఁదోడగునిన్
సేలుసెబాసని మెచ్చినఁ
జాలద! కీర్తి ప్రతిష్ఠ చాలద! మనసా! 4

క॥ హాలా హాలనామ విష
జ్వాలలచే బాధపడిన సాంబశివున కుం
జాలిన శ్రీరామజపము
చాలునదో కల్పవృక్ష సమమో! మనసా! 5

క॥ కాలోచిత సేవావ్రత
లాలసులన్ వ్రేలుజూపి లౌకిక భాషా
మూలమునఁ దిట్టకుండినఁ
జాలద! ఉత్సాహ పడుచుఁ జాలని యెడలన్. ౬

క॥ పాపాలనుఁ జేసిన నీ
పాపమునకు "అంతరాత్మభాగీరథి" లో
పాపక్షాలక పశ్చా
త్తాప స్నానంబు చాలదా! మానసమా! 7

క॥ ఉపకారికిఁ గించిత్ప్ర
త్యుపకారముఁ జేయలేక యుండినచో నీ
వపకారముఁ జేయని యొక
యుపకారముఁ జేసినన్ మహోపకృతియగున్ 8

క॥ తీరికలో ఘోర దురా
చారవిచార ప్రవాహ సన్నాహము నిన్
కౌరవ రంగాంతర సం
చారముఁ జేయించరాదు చాలక! మనసా! 9

"కొసరు పద్దియములు (సంకీర్ణము)"

క॥ పరసారస్వత యాత్రాం
తరమున నీ తేటతెనుఁగు తల్లియు నెంతో
మురిసెడి చక్కని దరగల
సరకును దిగుమతిగఁ జేయఁ జనుమా! మనసా! 1

క॥ కరవాలముఁ జేతంగొని
దురద కొఱకు గోకుకొనుటఁ దోఁచినరీతిం
బొరపాటునకును గురుజన
పరిహాసముఁ జేయఁబోవ వలదో! మనసా! 2

క॥ దురిత విచారక్రమమిా
వఱకుఁ దుఫానోయనంగ వచ్చినచో నీ
స్థిరశాంత మనోనాకం
దరుమఁ గలవుగాన జాగ్రతంగను మనసా! 3

క॥ కోరగాని విచారపరం
పరలకు నాహ్వాన మిచ్చి ప్రశ్నోత్తర సం
కరమన నునుకనుదంచిన
సరణి నొకతమాషఁ జూపఁ జనెదవ! మనసా! 4

క॥ పొరపాటున జరిగినయొక
పొరపాటున కెంతొ యేదొ మునిఁగె ననుచుఁ దోం
దరపాటున నీవారినిఁ
గఱచిన చందానఁ దగువుకై వెడలెదవా! 5

క॥ జరుగం బడునదితప్పక
జరుగును గాఁబట్టివ్యర్థ సంతాప సరో
వరమున మునుకలు వేసిన
సరణి బెరికి వానివోలెఁ జనెదవ! మనసా! 6

క॥ ప్రీతి మాటకుఁ దివ్యసుధా
పీతమని, నిష్ఫలితముగ వచించుట కంటెం
హితుల మగుచు మనమే స
మ్మత మనమునఁ జెప్పుకొనెదమా! మానసమా! 7

క॥ నీవట చంచలమతివట
కావున భయపడుదుగాని కలకాలము నే
నీపాడను గాన శుభ
స్థానరమై యుందు వంచుఁ దలతును! మనసా! 8

క॥ మనసా! నాలోన నినుం
గనలేక పరాయినోటఁ గనుచాటున నీ
గుణదోష విమర్శా ద
ర్శనమున నిను జూడ నాకు శక్యంబయ్యెన్. 9

క॥ గొప్ప తెలివిఁ దేట పఱచి
తప్పన్నేఁ జేయననెడి దాంభికునకు నో
చెప్పోయన నదియె మొదటి
తప్పై తప్పున్నగై ప్రథమమున నిలచెన్. 10

క॥ పొరపాటున నైన నన్నే
మరవన నెడివాడు మందమతియన స్వీయ
స్మరణ పరిమితినిఁ బాపము
మరచెను తానె స్వయం ప్రమాదమిదమనఁగా. 11

క॥ పేరాసకుఁ బెత్తనమును
గోరినచో రాదు కాని గోరకయున్నన్
ధీరోదాత్త మహాత్మునిఁ
జేరుఁ బ్రపంచ ప్రసిద్ధ చిత్రమిదియనఁగా. 12

క॥ గురుజన వాక్యములవు నీ
శిరము నిజముగా సజీవ సింహాసనమై
వరలినచో వలదనినను
సిరియుఁగా సంపదయు నిన్ను జేరెద! మనసా! 13

—: సమాప్తము. :—

సవరణ

పుట. 1. పద్యము 2. పంక్తి 3. లో 'పిలిచి∴' అను దానికి బదులుగా "నిలిపిన" అని సవరించుకొనవలెను.

పుట 2. పద్యము 2. పంక్తి 3. లో "కనుమానము" అనుదానికి బదులుగా "కనుమానము?" అని దిద్దుకొనవలె